క్లుప్తంగా

క్యారమ్స్ టోర్నీకి రండి



ఎంపీ మేడా రఘునాథరెడ్డిని ఆహ్వానిస్తున్న టోర్నమెంట్ నిర్వాహకులు

నందలూరు : నందలూరు రైల్వే కేంద్రంలో వచ్చే నెల 10వ తేదీ నుంచి ప్రారంభమయ్యే సౌత్ ఇండియా క్యారమ్స్ పోటీలకు రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి, నందలూరు ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి, రాజంపేట మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులురెడ్డిలను టోర్నమెంట్ నిర్వాహకులు ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరారు. ఈ నేపథ్యంలో ఎంపీ డబుల్ విజేతలకు అందజేసే రూ.40 వేల ప్రథమ బహుమతిని తాను అందజేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల కో–ఆప్షన్ సభ్యులు కరీముల్లాఖాన్, టోర్నమెంట్ నిర్వాహకులు పాల్గొన్నారు.

ఆకేపాటికి ఆహ్వానం



ఎమ్మెల్యే ఆకేపాటిని ఆహ్వానిస్తున్న ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు

నందలూరు : మండలంలోని నాగిరెడ్డిపల్లిలో వెలసిన శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ శరన్నవరాత్రి ఉత్సవాలకు రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిని మంగళవారం ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఆహ్వానించారు. దసరా పండుగ రోజున అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను అందుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. అలానే రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ్‌రెడ్డిని ఉత్సవాల్లో పాల్గొనాలని ఆహ్వాన పత్రం అందించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు చలపాటి నరసింహ, వల్లంకొండు చంద్రశేఖర్, పరిటాల ప్రసాద్, మంచికంటి నారాయణ పాల్గొన్నారు.

నేడు క్యూఆర్ కోడ్ ఆవిష్కరణ



కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు అర్బన్ : నియోజకవర్గంలోని ప్రతి వైఎస్సార్‌సీపీ కార్యకర్తకు అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రూపొందించిన డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ అండగా ఉంటుందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక పార్టీ కార్యాలయంలో నేడు (బుధవారం) ఉదయం 10 గంటలకు జరిగే డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ఆవిష్కరణకు కార్యకర్తలు, నాయకులు హాజరు కాలవాలని తెలిపారు. గ్రామగ్రామాన కార్యకర్తలకు జరుగుతున్న కూటమి ప్రభుత్వ వేధింపులను డిజిటల్ బుక్‌లో నమోదు చేయాలని చెప్పారు.

పోలీసుల కౌన్సెలింగ్



కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్‌ఐ రవిప్రకాష్ రెడ్డి

పెనగలూరు : మండలంలోని గ్రామాలలో వాహనాలను నడుపుతున్న మైనర్ డ్రైవర్లకు మంగళవారం ఎస్‌ఐ రవిప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ ఇచ్చారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ఇతర వాహనాలు నడుపుతున్న మైనర్లను స్టేషన్‌కు పిలిపించి ఎస్‌ఐ మాట్లాడారు. మైనర్ డ్రైవర్లు వాహనాలు నడిపినా, ఎక్కడైనా ప్రమాదాలు జరిగినా లేదా లైసెన్సులు లేకుండా ఉన్నట్‌లైతే డ్రైవర్లతోపాటు వారి తల్లిదండ్రులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొంతమంది మైనర్ డ్రైవర్లు ఇద్దరు, ముగ్గురితో డ్రైవింగ్ చేస్తున్నారని, అలాంటి వారు తనకు కనిపిస్తే చర్యలు తీసుకోక తప్పదని తెలియజేశారు. తల్లిదండ్రులు కూడా పిల్లలు చేత వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్త పడాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలివ్వద్దు

నందలూరు : మైనర్ పిల్లలు వాహనాలు నడిపితే ఆ వాహనాలను సీజ్ చేయడమే కాకుండా మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని ఎస్‌ఐ మల్లికార్జున రెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు 'మైనర్ డ్రైవింగ్' పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వరాదని ఎస్‌ఐ ప్రజలను కోరారు.

బుద్ధునికొండపై పూజలకు హైకోర్టు అనుమతి

మదనపల్లె రూరల్ : బుద్ధునికొండపై పూజలు నిర్వహించుకునేందుకు హైకోర్టు అనుమతి ఇచ్చిందని బౌద్ధ ఉపాసకులు పీటీయం.శివప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అక్టోబర్ 2న బుద్ధునికొండపై అశోక విజయదశమి, డాక్టర్.బీఆర్.అంబేడ్కర్ ధమ్మ దీక్షాదినం నిర్వహిస్తున్నామన్నారు. బుద్ధుడి విగ్రహాన్ని ధ్వంసం చేయడంపై కేసు నమోదుచేసి దర్యాప్తులో భాగంగా బుద్ధునికొండపైకి ఎవరూ వెళ్లరాదని పోలీసు, రెవెన్యూ అధికారులు ఆంక్షలు విధించిన నేపథ్యంలో జూలై 2 నుంచి పూజలు పూర్తిగా ఆగిపోయాయన్నారు.

దుర్గమ్మా.. దయ చూపమ్మా

దసరా పండుగను పురస్కరించుకుని నిర్వహించే శరన్నవరాత్రి ఉత్సవాలు చివరి దశకు చేరుకున్నాయి. మంగళవారం దుర్గాష్టమి సందర్భంగా ఆలయాల్లో అమ్మవారికి విశేష పూజలు, హోమాలు, అభిషేకాలు, కుంకుమార్చనలు, సహస్రనామ పారాయణాలు జరిపారు. సాయంత్రం ఉత్సవమూర్తులను దేదీప్యమాన్యంగా ప్రత్యేక రూపాల్లో అమ్మవార్లను అలంకరించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ అధికారులు, కమిటీ సభ్యులు తీర్థ, అన్నప్రసాదాలను అందజేశారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి.

– సాక్షి,నెట్‌వర్క్



రాజంపేట టౌన్: అమ్మవారిశాలలో మహిషాసురమర్దినిదేవిగా వాసవీమాత



నందలూరు: మండల కేంద్రంలో దున్నపోతును ఊరేగిస్తున్న దృశ్యం



చిన్నమండెంలో శ్రీ గాయత్రీ దేవి అలంకారం



సంబేపల్లె: దుర్గాదేవిగా శ్రీ దేవరరాయి నల్లగంగమ్మ



రాయచోటి టౌన్: దుర్గాదేవి అలంకరణలో ఉమామహేశ్వరి



రాయచోటి అర్బన్: విజయ దుర్గాదేవి అలంకారంలో..



పెనగలూరు: దుర్గాదేవి అలంకారంలో కామాక్షి దేవి



గాలివీడు: విశేష పూజలు అందుకున్న ఇరుగులమ్మ



సుండుపల్లె: దుర్గాదేవి అలంకారంలో అమ్మవారు




రాయచోటి టౌన్: మహిషాసురమర్దిని రూపంలో భద్రకాళి



లక్కిరెడ్డిపల్లి: దుర్గాదేవిగా సర్వమంగళా దేవి




సిద్దవటం: విజయదుర్గాదేవి అలంకరణలో దుర్గాదేవి



రాయచోటి టౌన్: మహిషాసురమర్దినిగా దాక్షాయిని దేవి



నందలూరు: మహిషాసురమర్దిని అలంకారంలో కన్యకాంబ



రాజంపేట టౌన్: మహిషాసురమర్దినిగా వీరచౌడేశ్వరిదేవి



ఒంటిమిట్టలో శ్రీ మహిషాసురమర్దినిగా వాసవాంబ



రాజంపేట టౌన్: చాముండేశ్వరిదేవిగా మారెమ్మ

ఎన్‌ఎంఎంఎస్ దరఖాస్తుకు గడువు పొడిగింపు

చిన్నమండెం : డిసెంబర్ 7న జరగనున్న నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష (ఎన్‌ఎంఎంఎస్)కు దరఖాస్తు చేసుకునేందుకు ఆన్‌లైన్ అప్లికేషన్‌ను ప్రభుత్వ పరీక్షల కార్యాలయ వెబ్‌సైట్ నందు అందుబాటులో ఉంచినట్లు ప్రభుత్వ పరీక్షల సంచాలకులు డా. కెవి శ్రీనివాసులురెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షకు దరఖాస్తు చేసేందుకు ఈ నెల 15వ తేదీ వరకు గడువు పొడిగించడం జరిగిందన్నారు. అలానే పరీక్ష రుసుము చెల్లించుటకు ఈ నెల 16వ తేదీ చివరి అని చెప్పారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్, ఎయిడెడ్, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలు, వసతి సౌకర్యం లేని ఆదర్శ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతూ, 7వ తరగతిలో 55 శాతం మార్కులు వచ్చి కుటుంబ సంవత్సరాదాయం రూ.3.50 లక్షలలోపు ఉన్న విద్యార్థులు ఈ పరీక్ష రాసేందుకు అర్హులన్నారు. వివరాలకు సంబంధిత వెబ్‌సైట్‌ను కానీ జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో గానీ సంప్రదించాలన్నారు.

భూ ఆక్రమణలను అడ్డుకోండి



స్టేషన్ ఇన్‌చార్జికి వినతిపత్రం ఇస్తున్న బాబుల్ రెడ్డి

పుల్లంపేట : మండల సాగుతున్న భూ ఆక్రమణలను అడ్డుకోవాలని ఎంపీపీ ముద్దా వెంకటసుబ్బారెడ్డి పోలీసులును కోరారు. అనంతసముద్రం గ్రామ సర్వేనెంబరు. 757లో తాము 50 సెంట్లు భూమి కొనుగోలు చేశామని, సదరు భూమికి సంబంధించి రిజిస్ట్రేషన్ కాపీలు ద్వారా తమకు పూర్తి హక్కులు ఉన్నాయన్నారు. ఇదే భూమిలో గడ్డం చిన్నపురెడ్డి అక్రమంగా ప్రవేశించి అరటి పిలకలు నాటడానికి ప్రయత్నించగా గతంలో తాము తహసీల్దార్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని, తమ ఫిర్యాదు మేరకు తహసీల్దార్ విచారణ జరిపి ఒకే సర్వే నెంబరులో ఇరువురు భూములు ఉన్నందున కోర్టుకు వెళ్లి సమస్యను పరిష్కారం చేసుకోవాలని సూచించినట్లు చెప్పారు. ఇందుకు సంబంధించి తహసీల్దార్ పుల్లంపేట ఎస్‌ఐకు ఆర్డర్ కాపీను పాస్ చేసి ఉన్నారు. కోర్టులో వ్యాజ్యం నడుస్తుండగా మంగళవారం చిన్నపురెడ్డి భూమిలోకి అక్రమంగా ప్రవేశించి మీ చేతనైంది చేసుకోండి మేము కూటమి నాయకులము అంటూ బెదిరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై ఎస్‌ఐకు పలుమార్లు ఫోన్ చేయగా స్పందించకపోగా స్టేషన్ ఇన్‌చార్జీకి వినతిపత్రం సమర్పించారు. 24 గంటలు సర్వీస్ చేయాల్సిన పోలీసు అధికారులు ఫోన్ స్విచ్ ఆఫ్ చేయడం ఆక్షేపనీయమని ఎంపీపీ పేర్కొన్నారు.

ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలి

రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ్‌రెడ్డి



అమ్మవారికి పూజలు చేస్తున్న మేడా రఘునాథ్‌రెడ్డి

రాజంపేట టౌన్ : ప్రజలందరూఅమ్మవారి ఆశీస్సులతో సంతోషకరమైన జీవనం సాగించాలని ఎంపీ మేడా రఘునాథ్‌రెడ్డి ఆకాంక్షించారు. పట్టణంలోని అమ్మవారిశాలలో మంగళవారం మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డి, నందలూరు ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డితో కలిసి రఘునాథ్‌రెడ్డి వాసవీ కన్యకా పరమేశ్వరిదేవిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రఘునాథ్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు. రాజంపేటలోని అమ్మవారిశాలలో జరిగే శరన్నవరాత్రి ఉత్సవాలు ఎంతో ప్రత్యేకతను సంతరించుకున్నాయన్నారు. దాదాపు 135 సంవత్సరాలుగా దసరా ఉత్సవాలను ఆర్యవైశ్యులు ఎంతో ఘనంగా నిర్వహిస్తుండటం అభినందనీయమని కొనియాడారు. ఉత్సవాల సందర్భంగా వాసవీమాతను దర్శించుకొని పూజలు చేయడం తన పూర్వజన్మ సుకృతమన్నారు. తొలుత మేడా రఘునాథ్‌రెడ్డి, పోలా శ్రీనివాస్‌రెడ్డి, మేడా విజయభాస్కర్‌రెడ్డిలకు ఆలయ పురోహితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గ్రంధే సత్యనారాయణగుప్తా, కౌన్సిలర్ సనిశెట్టి నవీన్‌కుమార్, వైఎస్సార్‌సీపీ వివిధ విభాగాల కన్వీనర్లు యోగీశ్వర్‌రెడ్డి, గాలివీటి వీరనాగిరెడ్డి, పాలగిరి సుధాకర్‌రెడ్డి, కలీమ్, తుమ్మల శ్రీధర్‌గౌడ్, నరసింహారెడ్డి, అన్నపూర్ణ మురళీ, బొగ్గరపు రాజేష్, సత్యాల రామకృష్ణ, శివ కుమార్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులపై తీవ్ర పనిభారం



మాట్లాడుతున్న వెంకట్రామయ్య

గాలివీడు : గ్రామ పంచాయతీ కార్మికులకు బ్యాంకు ఖాతాలకు జీతాలు చెల్లించాలని, అలానే కొబ్బరినూనె, చెప్పులు, టోపీలు, మాస్కులు, గ్లౌజులు, యూనిఫామ్ అందించాలని కార్మిక సంఘాల నాయకులు కోరారు. మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణలో జరిగిన కార్మికుల సమావేశంలో ఏపీ గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డి.వెంకట్రామయ్య, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు పాల్గొని మాట్లాడారు. కార్మికులకు నాణ్యమైన పనిముట్లు ఇవ్వాలన్నారు. కేవలం 11 మందితో పనిచేయించడం వలన వారి మీద తీవ్ర పనిభారం ఉందన్నారు. గాలివీడు జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచాలని కోరారు. బ్యాంకు అకౌంట్ ద్వారా వేతనాలు ఇవ్వకపోవడం సరికాదన్నారు. అకౌంట్ ద్వారా జీతాలివ్వాలని విన్నవించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యస్. సురేంద్రబాబు, సీఐటీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.ఓబులమ్మ ఎం.లక్ష్మీదేవి, నాయకులు రామచంద్ర, నరసింహులు, నారాయణమ్మ, రాజమ్మ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఇంటర్న్‌షిప్



టూ వీలర్ సర్వీస్ సెంటర్‌లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న టీచర్లు

సిద్దవటం : మండలంలోని భాకరాపేట 11వ బెటాలియన్ జెడ్పీహెచ్‌ఎస్‌లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పీఎం శ్రీ పథకం ఒకేషనల్ కోర్సులో భాగంగా ఆటోమోటివ్ విభాగంలో ఒకేషనల్ టీచర్ షేక్ మౌలాలి ఆధ్వర్యంలో ఇంటర్న్‌షిప్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమీర్‌బాషా తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ మాధవరం పరిసర ప్రాంతాల్లో ఉన్న టూ వీలర్ సర్వీస్ పాయింట్లకు విద్యార్థులను తీసుకెళ్లి ప్రయోగిక అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని 22.9.25న ప్రారంభించామని 01.10.2025వ తేదీ వరకు జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమయ్యే నైపుణ్యాలను పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని హెచ్‌ఎం సమీర్‌బాషా తెలిపారు.

ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలి



సంతకాల సేకరణ ఉద్యమంలో కాంగ్రెస్ నాయకులు

రాయచోటి జగదాంబసెంటర్ : దొంగ ఓట్లతో నరేంద్ర మోడీ మూడోసారి గద్దెనెక్కారని.. ఉద్దేశపూర్వకంగా ఓట్ల తొలగింపునకు పాల్పడిన అధికారులు, ఏజెంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గాజుల భాస్కర్ పేర్కొన్నారు. మంగళవారం అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాయచోటి పట్టణంలోని నేతాజీ సర్కిల్ వద్ద ఓటర్ల జాబితా అవకతవకలపై సంతకాల సేకరణ ఉద్యమం ప్రారంభించారు. ఈ సందర్భంగా గాజుల భాస్కర్ మాట్లాడుతూ బీజేపీ అవకతవకలకు పాల్పడి ఓటర్ల జాబితాలో లేని ఓటర్లను చూపించి, నిజమైన ఓటర్లను తొలగించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని మంటగలిపిందని ఆరోపించారు. కేంద్ర ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలని, ప్రజలకు సమగ్రంగా జవాబు చెప్పాల్సిన బాధ్యత ఉందని తెలియజేశారు. అనంతరం 'ప్రతి పౌరుడికి ఓటు ఒక హక్కు.. ఆ హక్కును కాపాడటం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం' అని ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీసీసీ చీఫ్ సెక్రటరీ అమీర్, జిల్లా ఉపాధ్యక్షులు దర్బార్‌బాషా, చెన్నకృష్ణ, షబ్బీర్, నాగార్జున, సల్మాన్, మియాజాన్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి కుట్రలపై న్యాయం గెలిచింది



ఒంటిమిట్ట: సంబరాలలో మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు



సుండుపల్లె: మండల కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

సుండుపల్లె : కూటమి ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసులో రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి బెయిల్ మంజూరైన సందర్భంగా మండల కన్వీనర్ రామస్వామిరెడ్డి ఆధ్వర్యంలో మండల వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం స్థానిక వైఎస్ఆర్‌సీపీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మిథున్ రెడ్డిని జులై 19న మద్యం అక్రమ కేసులో అరెస్టు చేశారన్నారు. బెయిల్ రాకుండా ప్రభుత్వం కుతంత్రాలు చేసిందన్నారు. అక్రమ అరెస్టు నుంచి ఎన్నో వేధింపులు, ఇబ్బందులకు గురి చేసినా చివరకు న్యాయమే గెలిచిందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఇస్మాయిల్, రాష్ట్ర బూత్ కమిటీల ప్రధాన కార్యదర్శి రెహమాన్‌ఖాన్, ఎస్టీ జిల్లా అధ్యక్షులు చంద్రనాయక్, మండల మైనార్టీ నాయకులు రహింబాషా, మధుసూదన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, ఖలీంబాషా, బాబురెడ్డి, శివారెడ్డి, వెంకట్రామిరెడ్డి, చింటూరెడ్డి, రాజశేఖర్‌నాయక్, మోహన్, అఫ్రిద్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఒంటిమిట్ట : డైవర్షన్ పాలటిక్స్‌లో భాగంగానే రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి అరెస్టు జరిగిందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ఒంటిమిట్టలోని స్థానిక వైఎస్సార్ విగ్రహం వద్ద ఎంపీ మిథున్‌రెడ్డి బెయిల్‌పై విడుదల అయిన సందర్భంగా మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన కేక్ కటింగ్ చేసి, బాణసంచాలను పేల్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇస్తానన్న సూపర్ సిక్స్ హామీలు పూర్తి స్థాయిలో అమలు చేయలేదని, అవన్ని ప్రజలు ప్రశ్ననిస్తారనే భయంతో వారు మాట్లాడుకునేందుకు ఏదో ఒక వివాదాన్ని తెరపైకి తెచ్చి ప్రజల ఆలోచనలను మళ్లిస్తున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రజా ప్రతినిధులు, శ్రేణులపై అక్రమ కేసులు బనాయించి, దాని గురించే ప్రజలు మాట్లాడుకునే విధంగా డైవర్షన్ పాలటిక్స్ చేస్తున్నారని చెప్పారు. అందులో భాగమే మన రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టు కూడా జరిగిందన్నారు. ఆయనపై ఆధారాలు లేని కారణంగా సోమవారం ఆయన జైలు నుంచి విడుదల చేయాలని ఏసీబీ కోర్టు ఆదేశించిందన్నారు. చాలా చోట్ల వైఎస్సార్‌సీపీ వారిపై అక్రమ కేసులు పెట్టి కూటమి ప్రభుత్వం రాక్షస ఆనందం పొందుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం రెడ్‌బుక్ పేరుతో అక్రమ కేసులు, అఘాయిత్యాలతో ఇబ్బంది పెట్టిన కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులను గుర్తిపెట్టుకుని వారికి తగిన బుద్ధి చెప్పేందుకు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి డిజిటల్ బుక్‌ను ప్రవేశపెట్టారని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు టక్కోలు శివారెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.